RNI.No.APTEL/2016/70467
జనం కోసమే జర్నలిజం
ప్రజాకాంక్ష
PRAJAKANKSHA
సమగ్ర వార్తా దినపత్రిక

మనదేశంలో పేదవాళ్ళ శ్రమను దోచుకుంటూ వాళ్ళ నెత్తి నెత్తురు జుర్రుకుంటున్న ధనస్వాములు మత సంబంధమైన నీతి శాస్త్రాల నీడలో రక్షింపబడటం ఘోరమైన విషయం... - బి.ఆర్.అంబేద్కర్

ప్రపంచంలోని ఇతర దేశాలకు భారతదేశానికి చాలా తేడా ఉంది. పది మంది చేసే వద్ధతికి భిన్నంగా ఒక్కడు పద్దెనా చేస్తే ఇతర దేశాల్లో అతన్ని పిచ్చివాడిలా జమకడతారు. కాని మన దేశంలో మాత్రం యోగపుంగవుడు అవుతాడు... - బి.ఆర్.అంబేద్కర్



## 'మన సామెతలు'

దేవుడు ఆదామును మట్టి బోమ్మగా నిర్మించి, వాని నాశికలలో తన జీవవాయువు ఊదగా, దేవునిలోని కొన్ని సుగుణాలు ఆదాములోనికి ప్రవేసించాయి. వాటిని మంచి చెడు తెలివినిచ్చు వృక్ష ఫల ప్రభావము చేత మంచితెలివితో లేక చెడుతెలివితో మాత్రమే వినియోగించుకునే నియమం మానవులు కలిగిఉన్నారు.

- బండారు దేవరాజు

- బండారు దేవరాజు

## ఇశ్రాయేలీయుల జాతీయగీతం హతిక్వా(నమ్మకం)



మధ్యాసియాలో భూమిక నట్టనడుమన యూదులనబడే ఇశ్రాయేలీయులు తమ దేవునిపై నిలుపుకున్న గొప్ప నమ్మకం (హతిక్వా) అనే ఆత్మీయ సంబంధమైన జాతీయ గీతాన్ని కలిగి ఉన్నారు. నఫ్తాలి హెర్జ్ లుంబర్ అనే పోలెండ్ యూదుడు 1878 లో హతిక్వ అనే గేయం వ్రాశాడు. దీనిని 1897 లో జరిగిన మొదటిగా జియోనిస్టు కాంగ్రెస్ సభ ఆమోదించింది. ఈ గీతం ఇశ్రాయేలీయుల దైవభక్తే దేశభక్తిగా వారి హృదయాలను పెనవేసుకొని ఉంటుంది. కనుకనే జర్మనీ ఆస్విట్జ్ - బిర్కనావు డెత్ కాంపులలో యూదులు మరణం వరకు ఆ గీతాన్ని ఆలపించక మానలేదు. ఎంతో సౌహార్ధపూరితమైన హతిక్వ గీతాన్ని 1948 నవంబర్ 12న ఇశ్రాయేలు ప్రభుత్వం తమ జాతీయ గీతంగా అమోదించింది. అదే రోజు ఇశ్రాయేలీయుల జాతీయ పతాకం కూడా ఆమోదింపబడింది. ఈ పతాకం తెలుపు రంగు వస్త్రంపై నీలిరంగుతో రెండు అడ్డ పట్టీలు మరియు ఆ పట్టీల మధ్యలో దావీదు ఆరుకోణాల నక్షత్రం (దావీదు మేగిన్) గుర్తు ముద్రించబడి ఉంటుంది. దీనిని ఐజక్ హారీస్ 1897లో తయారుచేశాడు. ఈ పతాకం 'ఎన్నటికీ పడిపోదు' అనే మసాదా కోట మనోబలాన్ని ప్రభవింపచేస్తుంది. ఈ జాతీయ పతాకం మరియు గీతంలోని భావాలు, గత 3500ల సంవత్సరాలుగా ఇశ్రాయేలీయులకు వారి పితరుల దేవునితో వారికిగల ప్రత్యక్ష సంబంధాన్ని సూచిస్తున్నాయి. అందుచేతనే నమ్మకం అనబడే వారి జాతీయగీతం, యూదుల హృదయగానంగా ప్రపంచ జాతీయ గీతాలలో ప్రత్యేకతను సంతరించుకుంది. పురాతన హీబ్రూ భాషలో వ్రాయబడిన ఈ గీతం వెనక ఇశ్రాయేలీయుల త్రికాల చరిత్ర దాగిఉంది. అది కన్నులముందు ప్రత్యక్షమౌతూ, తెలుగువారి హృదయాంతరంగాన్ని కూడా జ్ఞానచైతన్యంతో స్పృశింపకమానదు.

ప్రతి హృదయంలోని యూదు ఆత్మ - స్వాంతన పొందేవరకు
సియోనుకై ప్రతి కన్ను - ప్రాక్ దిగంతముల వరకు చూస్తూనే ఉంది.
మన పురాతన పితరుల దేశానికి తిరిగి రావాలి
మన దావీదు నివాస నగరం చేరాలి - అదే మన నిరంతరమైన ఆశ.
మనదేశ సమూహాలు - పరిశుద్ధ పితరుల సమాధులు దర్శించి
వారి ఘనతకు మూలమైన - నీతి న్యాయాలను హత్తుకునే వరకు
మన కళ్ళలో నీరు - ఎడతెగక వర్షిస్తూనే ఉంటుంది.
పతనమైన మన పరిశుద్ధ మందిర - పవిత్ర కోట గోడల శిధిలాలు
పునరుద్ధరింపబడే వరకు -మన కన్నీటి ఊట ప్రవహిస్తూనే ఉంటుంది.
గలతీ సముద్ర రోదన - ఆగిపోవునంత వరకు
జోర్ధాను నది పొర్లిపారి - హొద్దును తట్టుచునే ఉన్నది.
యోరూషలేమును పునరుద్ధరించే వరకు - నిర్మానుష్యపు రాజవీధులలో
దీనంగా కనపడే నగర ద్వారాల వద్ద - సియోను కుమార్తె దు:ఖ స్వరం
వినబడుతూనే ఉన్నది.
నా జాతి కుమార్తె కన్నీటి ప్రవంతి ఆనంద బాష్పాలుగా మారే వరకు - సియోనుకై చూచిన
చూపులు - ఇప్పటికీ మధ్య రాత్రులందు మనలను సంరక్షిస్తూనే ఉన్నాయి.
మన పితరుల సమాధులపై మంచు బొట్లుగా పడుచుండగా
మన శరీరాలలో ప్రతి రక్త బిందువు వేదనతో పరిభ్రమిస్తూనే ఉంది.
ఉగ్రుడైన మన పితరుల దేవుడు - ఇంకనూ దయచూపుచున్నాడని
మనలను ప్రేమతో దర్శిస్తున్నాడని గ్రహించిన - ప్రతి యూదు హృదయం ఉపొంగుతోంది.
మన దీర్ఘదర్శుల ప్రవచనాలు - నెరవేరుచున్నాయనే స్వరం పరవాసిగా ఉన్న
మన సోదరులకు చేరాలి - అప్పడే మన ఆశయం నెరవేరుతుంది.
నా ప్రజలారా సమాధానకరమైన మీ భూమికి తిరిగిరండి - నీకు మందు గిలాదులో
ఉన్నది - వైద్యుడు ఎఫ్రాయిములో ఉన్నాడు - నీ వైద్యుడు హృదయ జ్ఞానమిచ్చు మన
పితరుల దేవుడే - నా ప్రజలారా వెళ్ళండి - అచ్చట స్వస్థత ఖచ్చితంగా లభిస్తుంది.

ఈ గీతం విన్న ప్రతి ఒక్కరికీ ఇది ఎంతో దీనంగా మనో నిబ్బరంతో ఆలపించినట్లుగా ఉంటుంది. కాని రుమేనియా యూదులు తమ పితరుల దేవుడిని ఘనపరచే కరేజ్ అండ్ హార్సెస్ భాణీలతో మనోహరంగా రూపొందింపబడింది. పై చరణాలలో యూదులు ప్రపంచమంతటి నుండి తమ పితరుల వాగ్ధానదేశం చేరాలనే ఆశ కేవలం 30 శాతమే నెరవేరింది. అలాగే దేవుని పరిశుద్ద పట్టణమైన యెరూషలేములో తమ పితరుల దేవుని మందిరం(యావా హేకల్) ఇంకా పునరుద్ధరింపబడలేదు. ఇవి నెరవేరిన రోజే ఇశ్రాయేలీయులకు, క్రీ.శ 70 వ సంవత్సరంలో కోల్పోయిన తమ పితరుల దేవుని ప్రత్యక్షత మరలా వారికి లభించినట్లవుతుంది. అప్పటిదాక ఇశ్రాయేలీయులకు, తమ దేశ, జాతి వారసత్వ సంపదల విషయమై, నిజమైన గౌరవాలను పౌరస్పృహను పెంపొందించేందుకు, వారి జాతీయ గీతం హతిక్వా (నమ్మకం) సరికొత్త స్ఫూర్తిని అందిస్తూనే ఉంటుంది.

**- బండారు దేవరాజు**

YHWH TEMPLE High Priest
Guntur. Cell.No.9949145133

Printed, Published & Owned by TIMMIRI RUKMINI LALITHA DEVI, D.No. 7-17-122/2, Sri Nagar 3rd lane, Guntur - 522002. ANDHRAPRADESH, INDIA
Printed AT SRI KANAKA BHARGAV OFF - SET PRINTERS, D.NO.3-154/1, ANJANEYA COLONY, REDDYPALEM, GUNTUR - 1. ANDHRAPRADESH, EDITOR: BATHULA KUMUDVATHI, PH: 8801130095.